RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

మంచిమాట

కూరలో కారం ఎక్కువైతే
తినడానికీ మాటలో వెటకారం
ఎక్కువైతే వినడానికీ కష్టంగా
ఉంటుంది.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 288
ఆదివారం, అక్టోబర్ 04, 2026 , పేజీలు - 4 వెల : 2/-

ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

- విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో సౌకర్యల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.
- సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.
- అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి



హైదరాబాద్ :
ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్?రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు.విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతివారం సమీక్ష నిర్వహించాలి కలెక్టర్లతో పాటు అధికా రులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ పాఠశా లలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆస్పత్రు లను సందర్శిం చాల్సిందేనని స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలో ప్రతీ వారం సమీక్ష నిర్వహించాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేయాలన్నారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు

ప్రత్యేక ఫ్రేమ్‌వర్



హైదరాబాద్ :డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పు లిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.

వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్

కీలక ప్రకటన



హైదరాబాద్, అక్టోబరు 3 :
వచ్చే ఎన్నికల్లో పోటీపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. డీలిమిటెషన్ జరిగితే తుంగతుర్తిలో పోటీ చేస్తారనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి ఉత్తమ్ (శనివారం) చిట్‌చాట్ చేశారు. హుజూర్‌నగర్ నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయంలో సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు.తుంగతుర్తిలోని తాను పుట్టిన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజీల్లో మొత్తం డిజైన్ సమస్య అయితే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తేల్చిచెప్పారు. నిర్మాణ సంస్థల పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే వాళ్లే నిధులు ఖర్చు చేస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

బొల్లారం ఆయుధాల చోరీ కేసులో కీలక పురోగతి - మరో

ఏడుగురు నిందితుల అరెస్ట్



బొల్లారం: సంచలనంగా మారిన బొల్లారం ఆయుధాల చోరీ కేసులో పోలీసులు కీలక పురోగతి సా ధించారు. ఆయుధాల చోరీ కేసులో మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మల్లేశ్ ఇచ్చిన వివరాల తో వీరిని అదుపులోకి తీసుకున్నారు. కేసుకు సంబంధించిన పలు విషయాలను మల్కాజి గిరి సీపీ సుమతి వెల్లడించారు. మల్లేశ్ ఇచ్చిన వివరాలతో ఈ కేసులో ప్రధాన నింది తుడు మల్లేశ్ ఇచ్చిన వివరాలతో నిందితులు శేషు, వినోద్, ప్రవీణ్, నిరంజన్, మల్లికా ర్జున్, బీర్బల్ షా, అవి దెయ్‌ను అరెస్టు చేసి నట్లు సీపీ సుమతి వెల్లడించారు. నింది తులను కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మల్లేశ్ ఒకేసారి ధనవంతుడు కావాలని సుమతి చెప్పారు. నిందితుడు గతంలోనూ అనేకు పాల్ప డ్డాడని తెలిపారు. స్నేహితులతో కలిసి మల్లేశ్ ఆయుధాల చోరీకి పాల్పడ్డాడని సీపీ వివరించారు.

ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ కొనుగోలు చేసి ప్రయాణించిన

తెలంగాణ మంత్రులు

- డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు
- బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు
- జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం



హైదరాబాద్ :తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రులతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం చేయడం కోసం ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్య త్తులో దీనిని ఆటోలు, క్యాబ్‌లకు అనుసం ధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం డే పాస్‌తో మంత్రులతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో బేగంపేట మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి జూబ్లీ హిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సం దర్భంగా తనతో పాటు ప్రయాణించిన మంత్రులకు, భట్టి విక్రమార్క కాం బో పాస్ కొనుగోలు చేశారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజా రవాణా వైపు ప్రయాణికులను ఆకర్షితులను చేయడం కోసం ఈ పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పా రు. ప్రస్తుతం వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని తెలిపారు. కాంబో పాస్‌పై ప్రయాణించిన మంత్రుల్లో వివేక్, అజారుద్దీన్ ఉన్నారు.

22-ఎ సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

భూముల రిజిస్ట్రేషన్లకు గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్, అక్టోబర్ 3: తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. నాలా అనుమతి లేకుండా నివాస వినియోగంలోకి వచ్చిన పట్టా భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమమైంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటన విడుదల చేశారు. మెమో నెం. 48062/1/2026 ద్వారా జారీ అయిన ఈ ఉత్తర్వుల ద్వారా.. నాలా రుసుము చెల్లించి అర్హత ఉన్న భూములను రిజిస్టర్ చేసుకోవడానికి వీలు కల్పించారు. ఇప్పటికే జీవో 118, జీవో 76, ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు పలు ఉత్తర్వులు జారీ చేయగా, తాజాగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు ఉన్న 22-ఎ ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతినిచ్చారు.ఈ నిర్ణయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి చిత్తశుద్ధితో అమలు చేయాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్‌సీ , నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ సంస్కరణల అమలుపై రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని.. అర్హులైన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట కాలపరిమితిలోగా సేవలు అందించాలని ఆయన తేల్చిచెప్పారు.

75 శాతం సబ్సిడీతో రబీ విత్తనాల పంపిణీ..

రూ.52 కోట్లకు పైగా ఖర్చు



హైదరాబాద్, అక్టోబర్ 3:
రబీ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ మేరకు ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. యాసంగిలో తక్కువ నీరు, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలవ్యవధిలో అధిక ఆదా యాన్నిచ్చే పంటలకే రైతులు ప్రాధాన్యం ఇవ్వా లని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం యాసంగి పంటలను ప్రోత్సహించేందుకు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు రబీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. విత్తనాలపై 50 నుంచి 75 శాతం వరకు సబ్సిడీని కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొన్ని విత్తన రకాలకు 100 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. మొత్తంగా విత్తనాల సబ్సిడీకి రూ.52 కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తుమ్మల తెలిపారు. రబీ పంటలైన నూనెగింజలు, పప్పుధాన్యాల సాగుకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలను అందిస్తోందని తుమ్మల తెలిపారు. 21 జిల్లాల్లో 29వేల క్వింటాళ్లకుపైగా పప్పుధాన్యాల విత్తనాల పంపిణీమంత్రి తుమ్మల వెల్లడించారు.

నాలుగోసారి అధికారంలోకి వచ్చేందుకే

ఓట్ల తొలగింపు



హైదరాబాద్, అక్టోబరు 3 :
నాలుగోసారి అధికారంలోకి వచ్చేందుకే బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగించే కుట్రకు పాల్పడుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తీవ్ర ఆరోప ణలు చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియ ద్వారా ఈ కుట్రను అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని (ఈసీ) తన గుప్పిట్లో పెట్టుకుందని ఆరోపించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లను తొలగింపజేస్తున్నారని వీహెచ్ అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాసి, కొత్త రాజ్యాంగాన్ని అమలు చేయాలనే దురుద్దేశంతోనే ఇదంతా చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా జనాభా గణన జరుగుతున్నా, అందులో ఓబీసీల ప్రస్తావన లేదని దుయ్యబట్టారు.ఈ అంశంపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని వీహెచ్ ప్రకటించారు. రేపు శంషాబాద్‌లో ఓబీసీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టి, 'ఓబీసీ గర్జన'ను ఢిల్లీ వరకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. న్యాయం కోసం పోరాడేందుకు ఇదే చివరి అవకాశమని, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ కేంద్రం ఓబీసీ గణన చేపట్టేవరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

బాహ్య మూల్యాంకనం ప్రారంభం

చేగుంట అక్టోబర్ 03 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల కేంద్రంలోనీ పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట మండలంలోని పది పాఠశాలలోని 9వ తంగతి విద్యార్థుల జవాబు పత్రాలను బాహ్య మూల్యాంకనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ, బోనాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణారావు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గందె పాండు, రాజేశ్వరరావు, సురేందర్,ధనుంజయ,ప్రభా కర్,



నగేష్,శ్రీవాణి, వాణి, సోని,తదితరులు పాల్గొన్నారు

ఆపదలో ఉన్న వారికి అండగా

ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ



చేగుంట, అక్టోబర్,03 మెదక్ టుడే న్యూస్

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తన వంతు సహాయం అందిస్తూ చేగుంట ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. చేగుంట పట్టణానికి చెందిన బక్కోళ్ల పెంటమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి దశదినకర్మ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.

మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం మానవ త్వానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మహంకాళి ఆలయ చైర్మన్ సంద్రగు సతీష్, తలారి లింగం, కట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అంతొల్లా సురేష్

మెదక్,అక్టోబర్,3,మెదక్ టుడే న్యూస్:

హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసి, రాష్ట్ర అధ్యక్షుడిగా యాదయ్యను రెండోసారి ఎన్నుకున్నారు. యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీలో ఎల్లాపూర్ గ్రామానికి చెందిన అంతొల్లా సురేష్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్యకు, ఆరోగ్యశ్రీ కుటుంబ సభ్యులకు



కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం చేసిన

చేగుంట ఉప సర్పంచ్ రఫీ

- రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి - బాధిత కుటుంబానికి ఉప సర్పంచ్ రఫీ ఆర్థిక సాయం

చేగుంట అక్టోబర్ 3 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువకుడు సమీర్ రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.యువకుడి మృతి పట్ల చేగుంట గ్రామ ఉప సర్పంచ్ రఫీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే బాధిత కుటుంబాన్ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి తన సొంత నిధుల నుండి రూ. 5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.అంత్యక్రియలకు, కుటుంబ అవసరాలకు ఈ సాయం ఉప



యోగపడుతుందని తెలిపారు.మృతుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయం అందేలా కృషి చేస్తామని ఉప సర్పంచ్ రఫీ హామీ ఇచ్చారు.

కిష్టారెడ్డిపేట్ పటేల్‌గూడలో

సీసీ రోడ్లు మంజూరు చేయాలి



- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందజేసిన అమీన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 03:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని కిస్తారెడ్డిపేట్, పటేల్‌గూడ తదితర ప్రాంతాల్లో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ (ఐఏఎస్)ను కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక కాలనీల్లో సరైన రహదారులు లేక ప్రజలు, వాహనదారులు తీవ్ర రాకపోకల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచు కుని ప్రతిపాదిత ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి సత్వరమే పరిపాలనా అనుమ తులు, నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జోనల్ కమిష నర్‌ను కోరారు. రోడ్ల నిర్మాణం పూర్త యితే కాలనీవాసులకు మెరుగైన, సురక్షితమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. దీనిపై జోనల్ కమిషనర్ సాను కూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శీను, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్,సాయి గౌడ్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శివనూరులో విషాదం

కిష్టయ్య అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



చేగుంట అక్టోబర్ 3 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల తాజా మాజీ జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్ తండ్రి కిష్టయ్య మరణవార్త తీవ్ర విచారం కలిగించిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. కిష్టయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా కిష్టయ్య స్వగ్రామమైన పెద్ద శివనూరులో నిర్వహించిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ముదాం శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఏఐ-ఆధారిత మధుమేహ అంచనాపై

పరిశోధనకు పీహెచ్.డీ.

పటాన్‌చెరు, అక్టోబర్ 03:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకుడు సంతోష్ కుమార్ బెజుగం డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రోగి సహాయం కోసం హైబ్రిడ్ డీప్ ఎన్సెంబుల్ నెట్ వర్కును ఉపయోగించి మధుమేహ అంచనా'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, ఈఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. జ్యోతి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ పరిశోధన, ముందస్తు మధుమేహ ప్రమాద అంచనా కోసం ఒక తెలివైన, విశ్వసనీయమైన ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్లు తెలియజేశారు. దీని ముఖ్య ఫలితాలలో ఒకటి, రోగి డేటాలోని సంక్లిష్ట నమూనాలను సంగ్రహించడానికి పరిపూరక అభ్యాస విధానాలను ఏకీకృతం చేసే ఒక ఆప్టిమైజ్డ్ సీరియల్ కాస్కేడెడ్ కన్వల్యూషనల్ ఎన్సెంబుల్ నెట్ వర్కు ను రూపొందించారన్నారు. ప్రతిపాదిత ఫ్రేమ్ వర్కు సుమారు 98.98 శాతం ప్రయోగాత్మక అంచనా కచ్చితత్వాన్ని సాధించిందని తెలిపారు. ఇది ముందస్తు ప్రమాద గుర్తింపు, ఏఐ-ఆధారిత రోగి సహాయం కోసం దాని సామర్థ్యాన్ని తెలియజేసో



ందన్నారు.ఈ పరిశోధన క్లినికల్ నిర్ణయ మద్దతు, ధరించగలిగే ఆరోగ్య సంరక్షణ సాంకేతికతలు, స్మార్ట్ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలలో భవిష్యత్ వినియోగానికి ఒక ఆశాజనకమైన పునాదిని అందిస్తుందని, ఇది మరింత వ్యక్తిగతీకరించిన, అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణకు దోహదపడుతుందని వివరించారు.

డాక్టర్ సంతోష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించ డం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.ఎం. ప్రశాంత, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినం దించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కరెంట్ కోసం రామాయంపేటలో రైతుల రాస్తారోకో

రెండు గంటలు స్తంభించిన ట్రాఫిక్

పేట పట్టణంలో రైతులు రాస్తారోకో చేపట్టారు. రామాయంపేట--ఎల్కతుర్తి జాతీయ రహదారిపై విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది.ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉందని, ఈ సమయంలో నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 8 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నా..



ఎప్పుడు సరఫరా నిలిచిపోతుందో, ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా అందించాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



బెజ్జూరు, అక్టోబరు 3 వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని బెజ్జూరు అటవీశాఖ ఇన్‌చార్జి రేంజ్ అధికారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థులచేత ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులతో పాటు వన్య ప్రాణులను సంరక్షించుకోవాలన్నారు. వాటి ద్వారా అడవులకు రక్షణ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారులు సాఫియా బేగం, మనోహర్, సంతోష్, బీట్ అధికారులు నవ్యరెడ్డి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, పట్టణంలో శనివారం జాతీయ వన్యప్రాణి వారోత్సవాల కార్యక్రమాన్ని అటవీ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ అడవుల రక్షణకు అంతా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ ర్వహించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠ శాల విద్యార్థులు పక్షులను పరిశీలించి.. ప్రకృతి పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకొని పెంచికల్‌పేటలో శనివారం బర్డ్‌వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎల్లూరు చెరువు వద్ద నిర్వహించిన బర్డ్ వాక్‌లో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆకాశంలో విహరిస్తున్న పక్షులను నేరుగా గమనిస్తూ, పక్షుల జీవన విధానం, ప్రకృతిలో వాటి ప్రాధాన్యతని తెలుసుకుంటూ ఆసక్తిగా బర్డ్ వాక్ సాగింది. కార్యక్రమంలో డీఆర్‌వో అస్మా, ఎఫ్ఎస్‌వెలు అహ్మద్ అలీ, గోవింద్, ఎఫ్‌బీవోలు సంగదీప్, కళ్యాణ్, స్వర్ణలత, శిరీష, సతీష్, పాఠశాల సిబ్బంది, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీరంగూడలో మౌలిక వసతులు కల్పించాలి

- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్
- సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ హామీ



అమీన్‌పూర్, అక్టోబర్ 03:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లోని పలు కాలనీల్లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్ శనివారం శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ (ఐఏఎస్)ను కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. బీరంగూడ పరిధిలోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్లు పూర్తిగా గుంతలమయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి చేరుతోందని, వర్షాలు పడిన సమయంలో కాలనీలు జలమయమై దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళల్లో స్థానికులు, మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలలో తక్షణమే తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యలపై జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ సానుకూలంగా స్పందించారు. బీరంగూడ పరిధిలోని సమస్య లను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, వీధి దీపాల పునరుద్ధరణ పనులను పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవా సులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శరీరంలో ఐరన్ మాత్రమే కాదు ఇది తక్కువగా

ఉన్నా అలసటగా ఉంటుంది ఏం చేయాలంటే



తరచూ అలసటగా అనిపించడం, నిద్ర సరిగా పట్టకపోవడం, రాత్రివేళ కాళ్లలో అసౌకర్యంగా అనిపించడం లేదా ఎప్పుడూ ఆందోళనగా ఉండడం వంటి లక్షణాలను చాలామంది ఒత్తిడికి కారణంగా భావిస్తుంటారు. అయితే శరీరంలో ఇనుము నిల్వలు తక్కువగా ఉండడం కూడా ఇలాంటి సమస్యలకు సంబంధం కలిగి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అలసట తోపాటు ఆందోళన, రాత్రి వేళ కాళ్లలో అసహనం, జుట్టు రాలడం వంటి సమస్యలు ఉన్న మహిళలు తమ శరీరంలోని ఇనుము స్థాయిలను కూడా పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం కేవలం హిమోగ్లోబిన్ పరీక్షపై ఆధారపడకుండా ఫెరిటిన్ పరీక్ష చేయించుకోవడం ద్వారా శరీరంలో నిల్వగా ఉన్న ఇనుము గురించి మరింత సమాచారం తెలుసుకోవచ్చని చెబుతున్నారు. ఫెరిటిన్ కూడా ముఖ్యమే..హిమోగ్లోబిన్, ఫెరిటిన్ రెండూ ఇనుముకు సంబంధించినవే అయినప్పటికీ వాటి పాత్రలు వేర్వేరుగా ఉంటాయి. హిమోగ్లోబిన్ శరీరం ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఇనుము పరిస్థితి గురించి సూచిస్తే, ఫెరిటిన్ శరీరంలో నిల్వగా ఉన్న ఇనుము పరిమాణం గురించి తెలియజేస్తుంది. అందువల్ల హిమోగ్లోబిన్ సాధారణ స్థాయిలో ఉన్నప్పటికీ శరీరంలోని ఇనుము నిల్వలు తక్కువగా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రోజంతా శరీరం అలసిపోయినట్లు అనిపించినా రాత్రివేళ మెదడు ప్రశాంతంగా లేకపోవడం,అవసరం ఉందని సూచిస్తున్నారు.

విదేశీయుల వివరాల నమోదులో
నిర్లక్ష్యం వద్దు ఎస్పీ మాధవ్ రెడ్డి



పార్వతీపురం మన్యం జిల్లా, అక్టోబర్ 3 జిల్లాలో విదేశీయులకు వసతి కల్పించే హోట ళ్లు, విశ్రాంతి గృహాలు, గృహ యజమా నులు, ఆసుపత్రులు, వసతి గృహాలు, ఆశ్ర మాలు, విద్యాసంస్థల నిర్వాహకులు విదేశీ యుల రాక, బస, బయలుదేరే వివరాలను నిర్దేశిత ఆన్‌లైన్ విధానంలో నమోదు చేయాలని జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి తెలిపారు.విదేశీయుల పాస్‌పోర్టు, వీసా, వ్యక్తిగత, వసతి తదితర వివరాలను నిర్దేశిత వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసి 24 గంటల్లోగా సంబంధిత విదేశీయుల ప్రాంతీయ నమోదు అధికారి లేదా విదేశీయుల నమోదు అధికా రికి సమాచారం అందించాలని సూచించారు. వివరాల నమోదులో నిర్లక్ష్యం చేస్తే ఇమ్మి గ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టం--2025 ప్రకా రం రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు జరిమానా, 2 నుంచి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. విదేశీయులు చెల్లుబా టులో ఉన్న పాస్‌పోర్టు, వీసాతోనే జిల్లాకు రావాలని సూచించారు. విదేశాల్లో స్థిరపడిన భారతీయ పౌరులు ఎన్నికల్లో పోటీ చేయడం, ఓటు వేయడం, వ్యవసాయ భూములు కొను గోలు చేయడం వీలుకాదని తెలిపారు.

ఐక్యరాజ్యసమితి సమావేశానికి భారత పార్లమెంటరీ
ప్రతినిధిగా అరకు ఎంపీ గుమ్మ తనూజా రాణి

అరకు, అక్టోబర్ 3
అరకు నుంచి అమెరికా వరకు తనూజా రాణి ప్రస్థానం అంతర్జాతీయ వేదికకు చేరింది. ఐక్యరాజ్యసమితి 81వ సర్వసభ్య సమా వేశానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో అరకు లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజా రాణి ఎంపికయ్యారు. అక్టో బర్ 5 నుంచి 9 వరకు అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగే సమావేశంలో ఆమె భారత ప్రతినిధి బృందం సభ్యురాలిగా పాల్గొ ననున్నారు. 18 మంది సభ్యులతో కూడిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో ఆమెకు అవకాశం లభించింది.తెలుగుగిరిజన ప్రాంతానికి చెందిన ఎంపీగా అంతర్జాతీయ



వేదికపై భారతదేశానికి ప్రాతి నిధ్యం వహించే అవకాశం లభించడం విశే షంగా నిలిచింది. అరకు ప్రాంతం నుంచి ఐరాస వేదిక వరకు ఆమెకు దక్కిన ఈ అవకాశం గిరిజన ప్రాం తానికి గర్వకారణంగా నిలిచింది

తెలంగాణలో వనరుల సమీకరణపై ప్రత్యేక దృష్టి భట్టి విక్రమార్క

రాష్ట్రంలో వనరుల సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆదాయం పెంపునకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశి ంచారు. రాష్ట్ర సచివాలయంలో ఆదాయ వన రుల సమీకరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక అంశ ాలపై అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ భూముల విలువ పెంపు, సమర్థ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. పెట్టుబడులను ఆకర్షించే ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ఆదేశించారు.పర్యాటక రంగాన్ని కీలక ఆదా య వనరుగా తీర్చిదిద్దాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. రాబోయే గ్లోబల్ సమ్మిట్ కోసం 70 నుంచి 80 పర్యాటక ప్రాజెక్టుల డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గతంలో తెలంగాణ పర్యాటక రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. 11 చారిత్రక కోటల అభివృద్ధికి పీపీపీ విధానంలో బిడ్లు ఆహ్వానించినట్లు అధికారులు వివరించారు. టైగర్ టూరిజం కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని సూచించారు.

రాష్ట్రంలో కారవాన్ పార్కుల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. పాలసీలో అభ్యంతరాలు లేని పార్కుల దర ఖాస్తులకు త్వరితగతిన క్లియరెన్స్ ఇవ్వా లని భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. సంజయ్ జాజు సూచించారు.

శరీరంలో ఐరన్ మాత్రమే కాదు, ఇది తక్కువగా ఉన్నా
అలసటగా ఉంటుంది ఏం చేయాలంటే

రోలర్ కోస్టర్ రైడ్ వల్ల తీవ్రమైన మెదడు సమస్యలు వస్తాయా.
నిపుణులు ఏం చెబుతున్నారు



రోలర్ కోస్టర్ రైడ్లు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించినప్పటికీ, వాటి వేగం, ఆకస్మిక మలుపులు, ఒక్కసారిగా వేగం పెరగడం లేదా తగ్గడం వంటి కదలికలు శరీరంపై ఒత్తిడిని కలిగిస్తాయి. ముఖ్యంగా తల, మెడ, వెన్నె ముకపై ఈ ప్రభావం ఎక్కువగా ఉండే అవకా శం ఉంటుంది. ఇటీవల అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక వినోద ఉద్యానవన ంలోని వేగవంతమైన రోలర్ కోస్టర్‌పై ప్రయాణించిన కొందరు తీవ్ర మెదడు గాయాలకు గురయ్యారని ఆరోపిస్తూ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో రోలర్ కోస్టర్ రైడ్ల వల్ల ఎలాంటి గాయాలు సంభవి ంచవచ్చనే అంశం మరోసారి చర్చకు వచ్చిం ది. అయితే ఇలాంటి నాడీ సంబంధిత గాయా లు చాలా అరుదుగా నమోదవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

మెదడు పై ఒత్తిడి పెరిగే అవకాశం..

రోలర్ కోస్టర్‌లో ఒక్కసారిగా వేగం పెరగడం, తగ్గడం వల్ల తల వేగంగా కదులుతుంది. శరీ రం సీటు, భద్రతా పట్టీలతో స్థిరంగా ఉన్న ప్పటికీ తల ముందుకు, వెనక్కి లేదా పక్కలకు వేగంగా కదలడం వల్ల మెడపై ఒత్తిడి పడుతు ంది. ముఖ్యంగా తలలో జరిగే భ్రమణ కదలి కలు మెదడుపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. కొన్ని రైడ్లలో సీట్లు లేదా బోగీలు కూడా తిరుగుతుండడంతో ఈ కదలికలు మరింత ఎక్కువగా ఉంటాయి. ఫలితంగా మెడ, వెన్నెముకతోపాటు తలకు కూడా గాయాలు సంభవించే అవకాశం ఉంటుంది. అయితే సాధారణంగా ఇలాంటి తీవ్రమైన గాయాలు చాలా అరుదునే కనిపిస్తాయి.

మెదడు చుట్టూ రక్తస్రావం..

కొన్ని సందర్భాల్లో రోలర్ కోస్టర్ ప్రయాణం తరువాత మెదడులో లేదా మెదడు చుట్టూ రక్తస్రావం జరిగినట్లు వైద్య నివేదికల్లో నమో దైంది. రక్తనాళాలకు నష్టం కలిగితే తలలో ఒత్తిడి పెరిగి అత్యవసర చికిత్స అవసర మయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. తీవ్రమైన తల నొప్పి, పదేపదే వాంతులు, తికమక, మగత, స్పృహ కోల్పోవడం, ఫిట్స్, చేతులు లేదా కాళ్లలో బలహీనత, మాట్లాడడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూ డదు. అరుదైన సందర్భాల్లో మెదడులోని రక్తనా ళాలకు చీలిక ఏర్పడి రక్తం గడ్డకట్టడం, దాని ప్రభావంతో మెదడుకు రక్తప్రసరణకు అంత రాయం కలగడం వంటి సమస్యలు కూడా నమోదయ్యాయి.


ఎవరు రైడ్ చేయకూడదు..

గుండె లేదా రక్తనాళాల సమస్యలు, గతంలో నాడీ సంబంధిత సమస్యలు, మెడ లేదా వెన్నె ముక సమస్యలు ఉన్నవారు, ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నవారు అధిక వేగం తో కూడిన రైడ్ల విషయంలో ముందుగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ప్రతి వినోద ఉద్యానవనంలోనూ వయసు, ఎత్తు, ఆరోగ్య పరిస్థితులకు సంబంధించిన భద్రతా సూచనలు ఉంటాయి. వాటిని తప్పకుండా పాటించాలి. ముఖ్యంగా రైడ్ తర్వాత తల నొప్పి, తల తిరగడం లేదా వికారం వంటి లక్షణాలు తీవ్రంగా ఉండటం లేదా తగ్గకుం డా కొనసాగితే సాధారణమేనని భావించ కూడదు. తీవ్రమైన లేదా పెరుగుతున్న తలనొప్పి, పదేపదే వాంతులు, స్పృహ కోల్పో వడం, ఫిట్స్, బలహీనత, తిమ్మిరి, మాట్లాడ డంలో లేదా చూపులో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే తీసుకోవాలి.

శరీరంలో ఐరన్ మాత్రమే కాదు, ఇది తక్కువగా ఉన్నా అలసటగా ఉంటుంది.. ఏం చేయాలంటే..తరచూ అలసటగా అనిపించ డం, నిద్ర సరిగా పట్టకపోవడం, రాత్రివేళ కాళ్లలో అసౌకర్యంగా అనిపించడం లేదా ఎప్పుడూ ఆందోళనగా ఉండడం వంటి లక్ష ణాలను చాలామంది ఒత్తిడికి కారణంగా భావిస్తుంటారు. అయితే శరీరంలో ఇనుము నిల్వలు తక్కువగా ఉండడం కూడా ఇలాంటి సమస్యలకు సంబంధం కలిగి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అలసటతోపాటు ఆందోళన, రాత్రి వేళ కాళ్లలో అసహనం, జుట్టు రాలడం వంటి సమస్యలు ఉన్న మహిళలు తమ శరీరంలోని ఇనుము స్థాయిలను కూడా పరిశీలించు కోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం కేవలం హిమోగ్లోబిన్ పరీక్షపై ఆధారపడ కుం డా ఫెరిటిన్ పరీక్ష చేయించుకోవడం ద్వారా శరీరంలో నిల్వగా ఉన్న ఇనుము గురించి మరింత సమాచారం తెలుసుకోవచ్చని చెబు తున్నారు.

ఫెరిటిన్ కూడా ముఖ్యమే..

హిమోగ్లోబిన్, ఫెరిటిన్ రెండూ ఇనుముకు సంబంధించినవే అయినప్పటికీ వాటి పాత్రలు వేర్వేరుగా ఉంటాయి. హిమోగ్లోబిన్ శరీరం ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఇనుము పరిస్థితి



గురించి సూచిస్తే, ఫెరిటిన్ శరీరంలో నిల్వగా ఉన్న ఇనుము పరిమాణం గురించి తెలియ జేస్తుంది. అందువల్ల హిమోగ్లోబిన్ సాధారణ స్థాయిలో ఉన్నప్పటికీ శరీరంలోని ఇనుము నిల్వలు తక్కువగా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రోజం తా శరీరం అలసిపోయినట్లు అనిపించినా రాత్రివేళ మెదడు ప్రశాంతంగా లేకపోవడం, నిద్రకు ఇబ్బంది కలగడం వంటి లక్షణాలు కనిపిస్తే ఇనుము నిల్వల పరిస్థితిని కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

నిద్రపై ప్రభావం పడే అవకాశం..

శరీరంలో ఇనుము తక్కువగా ఉండడం నిద్రపై కూడా ప్రభావం చూపిస్తుందని నిపు ణులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ కాళ్లను కదిలించాలనే అసౌకర్యం కలిగించే రెస్ట్‌లెస్ లెగ్స్ సిండ్రోమ్‌తో తక్కువ ఇనుము స్థాయిలకు సంబంధం ఉంటుందని పేర్కొం టున్నారు. మెదడు పనితీరులోనూ ఇనుము కీలక పాత్ర పోషిస్తుంది. డోపమైన్, సెరోటోనిన్ వంటి రసాయనాల తయారీలో శరీరానికి ఇది అవసరం. అయితే ఫెరిటిన్ స్థాయిని మాత్రమే చూసి నిర్ధారణకి రాకూడ దని, శరీరంలో వాపు లేదా ఇన్ఫ్లమేషన్ ఉందో తెలుసుకోవడానికి సీఆర్‌పీ అనే రక్త పరీక్షతో కలిపి పరిశీలించడం ఉపయోగకం గా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

కొన్ని ప్రయోగశాలల్లో ఫెరిటిన్ స్థాయి 15 వరకు సాధారణంగా పరిగణించబడుతు న్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో రెస్ట్‌లెస్ లెగ్స్ సిండ్రోమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలు 75 లేదా అంతకంటే తక్కువ ఫెరిటిన్ స్థాయిలో ఇనుము చికిత్సను పరిగణించవ చ్చని చెబుతున్నాయి.

హిమోగ్లోబిన్ సాధారణంగా ఉన్నా..


హిమోగ్లోబిన్ సాధారణంగా ఉన్నప్పటికీ కొంతమంది మహిళల్లో ఫెరిటిన్ స్థాయిలు తక్కువగా ఉండే అవకాశం ఉందని నిపుణు లు చెబుతున్నారు. అందువల్ల నిరంతరం అలసట, నిద్రలో ఇబ్బంది, రాత్రివేళ కాళ్లలో అసౌకర్యం, జుట్టు రాలడం లేదా ఆందోళన వంటి లక్షణాలు ఉంటే వాటిని కేవలం ఒత్తిడికి ఆపాదించకుండా వైద్యుల సలహాతో కారణాన్ని తెలుసుకోవడం ముఖ్యం. ఫెరిటిన్ పరీక్ష ద్వారా శరీరంలోని ఇనుము నిల్వల గురించి అదనపు సమాచారం పొందవచ్చు. అయితే ఫెరిటిన్ ఫలితాలను సీఆర్‌పీ వంటి ఇతర పరీక్షలు, వ్యక్తి లక్షణాలు, మొత్తం ఆరోగ్య పరిస్థితితో కలిపి వైద్యులు అంచనా వేయాలి. స్వయంగా ఇనుము మందులు తీసుకోవడం కంటే పరీక్షల ఆధారంగా వైద్యుల సలహా తీసుకోవడం సరైన విధాన మని నిపుణులు సూచిస్తున్నారు.

గుండె సమస్య ఉంటే ఈ అసాధారణ శబ్దమే
ముందుగా వైద్యులకు వినిపిస్తుంది ఏం చేయాలంటే

గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నా ప్రతి ఒక్కరికీ వెంటనే ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపించాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు సాధారణ ఆరోగ్య పరీక్షలో వైద్యుడు స్టెతస్కోప్‌తో గుండెను పరిశీలిస్తున్నప్పుడు వినిపించే ఒక అసాధారణ శబ్దమే గుండెకు సంబంధించిన సమస్యకు తొలి సంకేతంగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు. గుండె కొట్టుకునే ప్రతిసారీ రక్తం గుండె గదుల గుండా ప్రవ హిస్తుంది, గుండె కవాటాలు తెరుచుకుని మూసుకుంటాయి. సాధారణంగా ఈ ప్రక్రియ ఒక క్రమబద్ధమైన శబ్దాన్ని కలిగిస్తుంది. అయితే రక్తప్రవాహం సజావుగా కాకుండా కొంత అస్తవ్యస్తంగా మారినప్పుడు సాధారణ గుండె చప్పుళ్లకు అదనంగా ఒక ప్రత్యేకమైన శబ్దం వినిపిస్తుంది. దీనినే గుండె మర్మర్‌గా పిలుస్తారు.

శబ్దం వినిపిస్తే ఏమవుతుంది..

గుండె మర్మర్ వినిపించినంత మాత్రాన గుండెకు తీవ్రమైన సమస్య ఉందని అర్థం కాదు. కొన్ని మర్మర్లు పూర్తిగా ప్రమాద రహితంగా ఉంటాయి, ఎలాంటి సమస్యలకు దారితీయవని నిపుణులు చెబుతున్నారు. అయితే మరికొన్ని గుండె కవాటం సన్నబడడం లేదా సరిగ్గా మూసుకోకపోవడం,



గుండె నిర్మాణంలో లోపాలు, రక్తప్రవాహంలో అసాధారణ మార్పులు, పుట్టుకతోనే ఉన్న కొన్ని గుండె సమస్యలకు సంబంధించినవిగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల మర్మర్ అనేది స్వయంగా ఒక వ్యాధి నిర్ధారణ కాదు. గుండెను మరింతగా పరిశీలించాల్సిన అవ సరం ఉందని సూచించే ఒక సంకేతంగా దీనిని చూడాలి. ముఖ్యంగా గతంలో గుండె సమస్యలు ఉన్నవారు లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు ఇలాంటి అసాధారణ శబ్దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు.

ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త..గుండె కవాటం సరిగ్గా పనిచేయకపోయినా లేదా రక్తప్రవా హంలో స్వల్ప మార్పులు ఉన్నా, గుండె కొంతకాలం అదనపు శ్రమతో తన పనిని కొనసాగిస్తుంది. అందువల్ల సమస్య ఉన్న ప్పటికీ కొందరికి సంవత్సరాల పాటు ఎలాంటి లక్షణాలు కనిపించవు. సమస్య క్రమంగా పెరిగినప్పుడు సాధారణం కంటే ఎక్కువగా అలసటగా అనిపించడం, గతంలో ఇబ్బంది కలిగించని పనులు చేసినా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, తల తిరగడం, గుండె వేగంగా లేదా అస్తవ్యస్తంగా కొట్టుకున్నట్లు అనిపించడం, చీలమండలు లేదా కాళ్లలో వాపు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాలు బయటపడే సమయానికి గుండెకు సంబంధించిన సమస్య కొంతకాలంగా ఉండి ఉండే అవకాశం ఉంది. అందుకే లక్షణాలు వచ్చే వరకు వేచి ఉండకుండా సాధారణ ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదు.

పరీక్షలతో నిర్ధారణ..

వైద్యుడు కొత్తగా లేదా అసాధారణమైన గుండె శబ్దాన్ని గుర్తించినప్పుడు, ముఖ్యంగా దానికి తోడు ఏవైనా లక్షణాలు ఉన్నా లేదా కుటుం బంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నా, తదుపరి పరీక్షలు అవసరం అవుతాయి. పరిస్థితిని బట్టి ఎకోకార్డియోగ్రామ్ ద్వారా గుండెను అల్ట్రా సౌండ్‌తో పరిశీలించే అవకాశం ఉంది. అలాగే గుండె విద్యుత్ కార్యకలాపాలను తెలుసు కోవడానికి ఈసీజీ చేస్తారు. అవస రమైతే మరికొన్ని గుండె సంబంధిత పరీక్షల ను కూడా వైద్యుడు సూచిస్తారు.

అనారో గ్యంగా అనిపించకపోయినా గుండెలో సమస్య ఉండే అవకాశం ఉన్నం దున సాధారణ శారీ రక పరీక్షలు ఇప్పటికీ ముఖ్యమే. గుండె నుంచి వినిపించే అసాధా రణ శబ్దాన్ని తగిన పరీక్షలతో వైద్యుడు పరిశీ లించడం ద్వారా కొన్ని సమస్యలను ముందుగానే గుర్తించే అవ కాశం ఉంటుం దని నిపుణులు చెబుతున్నారు.

అంత్యక్రియలకు వెళ్తుండగా విషాదం అనంతగిరి బస్సు ప్రమాదంలో
ముగ్గురు మృతి, 15 మందికి తీవ్రగాయాలు




వికారాబాద్ : ఊరి అల్లుడి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు బంధువులతో కలిసి బయలుదేరిన వారి ప్రయాణం విషాదాంతమై ంది. వికారాబాద్ జిల్లా శంకర్‌పల్లి మండలం కేసారం నుంచి ధారూర్ మండలం చింతకు ంటకు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అనంతగిరి ఘాట్ రోడ్డులో బోల్తా పడింది. బస్సులో దాదాపు 50 మంది ఉండగా.. ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సుమారు 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలి ంచారు.

అంత్యక్రియల కోసం బయలుదేరిన కుటుంబాల్లో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నిం పింది. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పార్లమెంటరీ రక్షణ కమిటీలో ఎంపీ దామోదర్ రావు

బీఆర్ఎస్ ఎంపీ దీనకొండ దామోదర్ రావు కు మరో గౌరవం లభించింది. రాజ్యసభ సభ్యుడైన ఆయన తాజాగా పార్లమెంటరీ రక్షణ శాఖ స్థాయి సంఘం 2026-27 కమిటీలో చోటు దక్కించుకున్నారు. పునర్వ వస్థీకరణలో భాగంగా ఆయనతో పాటు ఆంధ్ర ప్రదేశ్ నుంచి కేశినేని శ్రీనాథ్ ఈ కమిటీకి ఎంపికయ్యారు. లోకసభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, హీరో కమల్ హాసన్ కూడా ఇందులో సభ్యులుగా ఉన్నారు. రాధా మోహన్ సింగ్ చైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ కమిటీలో రాజ్య సభ నుంచి పది మంది ఎంపీలు, లోక్ సభ నుంచి



21 మంది ఎంపీలకు చోటు లభించి ంది.పార్లమెంట్‌లో పలు స్థాయి సంఘాలకు 2026-27 వార్షిక కాలానికి సభ్యులను ప్రకటించింది. రక్షణ కమిటీలో బీఆర్ఎస్ ఎంపీ డి.దామోదర్ రావు సభ్యుడిగా ఎంపిక య్యారు. ఆయనతో సహా రాజ్య సభ నుంచి 10 మంది ఈ కమిటీకి ఎంపికయ్యారు. రాధా మోహన్ సింగ్ చైర్మన్‌గా వ్యవహరి ంచనున్న ఈ కమిటీలో లోక్ సభ నుంచి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో పాటు 20 మందికి చోటు దక్కింది.

వాణిజ్యం, విద్య, మహిళలు, పిల్లలు, యువ త, క్రీడలు.. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, హోమ్ వ్యవహారాలు, పరిశ్రమలు.. వ్యక్తిగత, ప్రజా విజ్ఞప్తులు.. శాస్త్ర సాంకేతిక, పర్యావం ణం, అడవులు, వాతావరణ మార్పులు. .రవా ణా, పర్యాటకం.. వ్యవసాయం, పశుసంపద, ఆహార పరిశ్రమ.. రసాయనాలు, ఎరువులు.. బొగ్గు, గనులు, ఉక్కు.. సమాచార, సాంకే తికత, వినియోగదారుల వ్యవహారాలు, ఆహా రం, ప్రజా పంపిణీ.. ఇంధనం, విదేశీ వ్యవ హారాలు, ఆర్థికం, గృహ నిర్మాణం, కార్మికు లు, వస్త్ర పరిశ్రమ, నైపుణ్య అభివృద్ధి, పెట్రోలియం, సహజ వాయువు, రైల్వే, గ్రామీణ అభివృద్ధి, పంజాయతీ రాజ్, సామా క న్యాయం, సాధికారిత, నీటి వనరులు.. వంటి 24 కమిటీలకు సభ్యులను ఎంపిక చేసింది పార్లమెంట్. ఆయా కమిటీ సభ్యులు తమ విభాగానికి సంబంధించిన నివేదికను లోక్ సభ, రాజ్య సభకు సమర్పించాల్సి ఉంటుంది. ప్రకటన విడుదల చేసింది.

మెదక్ టుడే దిన పత్రిక

అనంతగిరి ఘాట్‌రోడ్డులో బస్సు బోల్తా - ముగ్గురు మృతి, 51 మందికి గాయాలు

వికారాబాద్ జిల్లా :అనంతగిరి ఘాట్‌రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ట్రావెల్స్? బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరో 51 మందికి గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను అంబులెన్సులు, వాహనాల్లో సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ట్రావెల్స్ బస్సులో 54 మంది ప్రయాణికులు ఉన్నారు. మెరుగైన వైద్యానికి సీఎం ఆదేశాలుపటాన్‌చెరు నుంచి వికారాబాద్ జిల్లా చింతకుంట వెళుండగా ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న బంధువు అంత్యక్రియలకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు



తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. సహాయక చర్యల్లో పాల్గొనాలిబస్సు ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం, పలువురు గాయపడటం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.క్షతగాత్రులను వెంటనే రక్షించి, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సహాయక చర్యల్లో పాల్గొనాలని స్థానిక బీఆర్ఎస్ నాయకత్వానికి పిలుపునిచ్చారు. ప్రమాదంలో చిక్కుకున్న వారికి అవసరమైన సహాయం అందేలా స్థానిక నాయకులు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. 'వికారాబాద్ జిల్లా అనంతగిరి సమీపంలో బస్సు లోయలో పడిపోయిన ఘటన తీవ్రంగా కలచివేసింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం, పలువురు గాయపడటం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను."

వరంగల్ ఎయిర్‌పోర్టు పనుల్లో ముందడుగు.. బౌండరీ వాల్‌కు టెండర్ ఖరారు



వరంగల్ :వరంగల్ (మామనూరు) ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనుల్లో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మొదటి దశ పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టు సంస్థను ఖరారు చేసింది. ఎయిర్‌పోర్టుకు కొత్తగా సేకరించిన భూమికి రక్షణ గోడ (బౌండరీ వాల్) నిర్మించే పనులను హైదరాబాద్‌కు చెందిన సైదాక్స్ ఇంజనీర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది.ఈ కాంట్రాక్టును సెప్టెంబర్ 29న ఖరారు చేశారు. ఈ పనుల కోసం ఏఏఐ రూ.21.39 కోట్లను అంచనా వ్యయంగా నిర్ణయించగా, సైదాక్స్ సంస్థ కేవలం రూ.13.28 కోట్లకే పనులు పూర్తి చేస్తామని బిడ్ దాఖలు చేసింది. ఇది అంచనా వ్యయం కంటే 37.89 శాతం తక్కువ. దీనివల్ల ప్రభుత్వానికి దాదాపు రూ.8.10 కోట్లు ఆదా కానుంది.కాంట్రాక్టు ప్రకారం, కొత్తగా సేకరించిన 283 ఎకరాల భూమి చుట్టూ ప్రీకాస్ట్ బౌండరీ వాల్ నిర్మించడంతో పాటు, పాత ప్రహరీ ఎత్తును కూడా పెంచనున్నారు. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) నిబంధనలకు అనుగుణంగా ఈ పనులు జరుగుతాయి. అక్టోబర్ 9న పనులు ప్రారంభించి, 15 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం, అక్టోబర్ 14లోపు సైదాక్స్ కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులోని ఏఏఐ కార్యాలయంలో అధికారిక ఒప్పందంపై సంతకాలు చేయాలి.

కాంగ్రెస్ పని అయిపోయిందనడానికి సంకేతం ఇదే



హైదరాబాద్:సాధారణంగా ఎప్పుడైనా ప్రతిపక్షం నుంచి అధికారంవైపు పోతరు.. ఇంకా ఎన్నికలు రెండేళ్లున్నాయి. కానీ ఇప్పుడే కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతోంది. ఇది దేనికి సంకేతం ఇక కాంగ్రెస్ పని అయిపోయిందన్నారు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు . నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీ చేరారు. వారికి హరీశ్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లవుతోంది.. వీళ్లవి ఉత్తుత్త మాటలే తప్ప చేతలేవి లేవని మనసున పట్టింది. ఈ రోడ్లు కూడా వేయడానికి చేతనైతలేదు.. కొత్తరోడ్డు కాదు.. ఉన్న రోడ్డుకు పొక్కలు పడితే డాంబర్ పోయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లయింది. ఆనాడు కేసీఆర్ రోడ్డు వేయిస్తే బొక్కలు పడితే డాంబర్ పోసే తెలివిలేదు ప్రభుత్వానికి అన్నారు. ఇందులో ఉంటే కూడా దండగే..దీంతో కాంగ్రెసోళ్లమని చెప్పుకుందామంటే వాళ్లకు భయమైతుందన్నారు.

బొల్లారం ఆయుధాల చోరీ కేసులో కీలక పురోగతి - మరో ఏడుగురు నిందితుల అరెస్ట్

బొల్లారం: సంచలనంగా మారిన బొల్లారం ఆయుధాల చోరీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆయుధాల చోరీ కేసులో మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మల్లేశ్ ఇచ్చిన వివరాలతో ఈ కేసు లోని ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన పలు విషయాలను మల్కాజిగిరి సీపీ సుమతి వెల్లడించారు. మల్లేశ్ ఇచ్చిన వివరాలతోఈ కేసులో ప్రధాన నింది తుడు మల్లేశ్ ఇచ్చిన వివరాలతో నిందితులు శేషు, వినోద్, ప్రవీణ్, నిరంజన్, మల్లికార్జున్, బీర్బల్ షా, అవి దెయ్‌ను అరెస్టు చేసినట్లు సీపీ సుమతి స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి నిందితుల వివరాలను కోర్టులో ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. నింది తుడు మల్లేశ్ ఒకేసారి ధనవంతుడు కావాలని ఈ నేరానికి పాల్పడ్డాడని చెప్పారు. నిందితుడు గతంలో కూడా చాలా దొంగతనాలకు పాల్ప డ్డాడని అన్నారు. తన స్నేహితులతో కలిసి మల్లేశ్ ఆయుధాల చోరీకి పాల్పడ్డాడని వివరించారు.దోపిడీలకు వాడాలని కుట్రఏ2 శేషు, ఏ3 వినోద్, ఏ4 ప్రవీణ్? ఆర్మీలో పని



చేస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు సీపీ సుమతి పేర్కొన్నారు. ఆయుధాలను బ్యాంకులు, జ్యువెల్లరీ షాపుల్లో చోరీలకు వాడాలనుకున్నార ని వెల్లడించారు. ధనవంతులను బెదిరించి దోపి డీలకు వాడాలని కుట్ర చేసినట్లు తేలిందని తెలిపారు.ఉగ్రవాద లింకులు లేవని స్పష్టంఆ యుధాలు కావాలని ఇద్దరు పశ్చిమ్ బెంగాల్ వాసులు సంప్రదించారని చెప్పారు. పిస్టల్‌కు రూ.3 లక్షలు, లాంగ్ వెపన్‌కు రూ.5 లక్షలకు ఒప్పందం జరిగిందని వెల్లడించారు. మల్లేశ్‌పై గతంలో అచ్చంపేట, అమ్రాబాద్ పీఎస్‌లలో చోరీ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయుధాల కేసులో ఉగ్రవాద లింకులు లేవని స్పష్టం చేశారు. ఆయుధాలతో చోరీలకు పాల్పడే ఉద్దేశంతోనే కుట్ర జరిగిందని వివరించారు.

కనీస ఛార్జీలు పెరిగాయ్ - ఇకనైనా ఆటో అన్న 'మీటరు' వేసేనా

హైదరాబాద్: ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఆటోలు, బైకులు, క్యాబ్?లలో సులభంగా ప్రయాణిస్తున్నాం. పైగా ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి యాప్‌లు అందుబాటులోకి రావడంతో ప్రయాణం మరింత సులభతరమైంది. అయితే గతంలో హైదరాబాద్‌లో ఒక చోట నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే ఆటోలనే ఆశ్రయించేవారు. ముందుగా మీటరా, లేదా మీటరు లేకుండానా అని డ్రైవర్‌తో ప్రయాణికులు మాట్లాడుకునే వారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఈ సంప్రదాయం పూర్తిగా కనుమరుగైపోయింది.ప్రధానంగా సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో ఆటోలు బుక్ చేసుకునేందుకు యాప్?లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో నేటి జెన్ ఆల్ఫా తరానికి ఆటో మీటర్ అంటే ఏమిటో కూడా తెలియడం లేదు. నేడు నగరంలో ఉన్న ఆటోల్లో దాదాపుగా ఇవి కనుమరుగయ్యాయి. ఇదిలా ఉండగా ఆటోల కనీస ఛార్జీలు పెంచుతూ రవాణా శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ మీటర్ల అంశం మరోసారి చర్చల్లోకి వచ్చింది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా సుమారు 1.09 లక్షల ఆటోలు తిరుగుతున్నాయి.ఉన్నా పనిచేయవు, చేసినా వేయరునగరంలోని ఆటో ఛార్జీలు పెంచక సుమారు పుష్కర కాలం అవుతోందని ఆటో డ్రైవర్లు చెబుతున్నారు. మీటర్లు ఉన్నప్పటికీ అవి కేవలం అలంకారప్రాయంగా మార్చారని అంటున్నారు. చాలా వరకు నిర్దిష్ట దూరానికి తగిన ఛార్జీలు వసూళ్లు చేస్తున్నారు. యాప్?ల వినియోగం పెరగడంతో ప్రయాణికులకు కూడా మీటర్లు అవసరం అంతగా లేకపోయింది. నేడు వెళ్లాల్సిన దూరం యాప్?లో చూసుకొని ఆటో, క్యాబ్, బైక్‌ల ఛార్జీలు చూసుకొని



ఉత్తమమైన దానిని ఎంచుకొని బుక్ చేస్తున్నారు.పక్కాగా అమలు చేస్తేనే మేలుపెంచిన ఆటో ఛార్జీలపై ప్రయాణికులు స్పందిస్తున్నారు. పెంచిన ధరలను ఆటోవాలాలు ఎప్పటి నుంచో అమలు చేస్తున్నారని చెబుతున్నారు. మరి కొన్ని చోట్లైతే సాధారణ ఛార్జీల కంటే ఎక్కువగానే వసూలు చేస్తున్నారని అంటున్నారు. అయితే మీటర్?ను పక్కాగా అమలు చేస్తే ప్రయాణికులకు మేలు కలుగుతుందని సూచిస్తున్నారు."ప్రస్తుతం ఛార్జీలు ఓ కొలిక్కి వచ్చాయి. మరో మూడు నెలల్లో ఆటోలన్నీ డిజిటల్? మీటర్లు పెట్టుకోవాలి. దీనిపై విధి విధానాలను త్వరలో వెల్లడిస్తాం. ఫిట్‌నెస్‌కు ముందు తూనికల కొలతల అధికారులు పరిశీలించి మీటర్ లాక్ తీసి ఆటోకు బిగించి ధ్రువీకరిస్తారు. ఆ తర్వాతే ఫిట్‌నెస్ పూర్తవుతుంది" - వెంకటరమణ, జేటీసీ ప్రయాణికులూ సహకరించాలిదశాబ్ద కాలం తర్వాత ఆటో ఛార్జీలు పెరిగాయని ఆటో సంఘాల ఐకాస నేత సత్తిరెడ్డి పేర్కొన్నారు. దీనికి ప్రయాణికులు సహకరించాలని కోరారు. ఆటో డ్రైవర్లు సాధ్యమైనంత త్వరగా మీటర్లు బిగించుకునేలా చేస్తామన్నారు. యాప్ సేవలు వాడుకున్నా మీటర్లతో ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు.ఆటో కనీస ఛార్జ్ రూ.30తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణా శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు పన్నెండు సంవత్సరాల తర్వాత ఆటో ఛార్జీలు పెరిగాయి. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 చొప్పున వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో డిటెన్షన్ ఛార్జీలు 75 పైసలుగా నిర్ణయించారు. అర్ధరాత్రి ఉన్న ప్రతి లగేజీ ప్యాకేజీకి ఛార్జీ రూ.25 పైసల నుంచి రూ.50 పైసలకు పెంచారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్ల ఏర్పాటుగరిష్ఠ లగేజీ పరిమితి 100 కిలోలుగానే కొనసాగించారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

సంకపల్లిలోని 45 ఇండ్లకు పరిహారం ఎప్పుడు ఇస్తారు

వేములవాడ: వేములవాడలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. సిరిసిల్లలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఆది శ్రీనివాస్‌కు వాక్చాతుర్యం, మాట్లాడే ప్రతిభ ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆ స్థాయిలో ఫలితాలు



కనిపించడం లేదని చల్మెడ విమర్శిం చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పకుండా ఇతర అంశాలను తెరపైకి తీసుకురావడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.చల్మెడ మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలను ప్రస్తావిస్తూ.. గతంలో సంకపల్లి వంటి గ్రామాల్లో అప్పటి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యటించిన సందర్భంగా నిర్వాసితులకు రూ.5.04 లక్షల పరిహారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.మిడ్ మానేరు సమస్యలు 2005--06 కాలం నుంచే కొనసాగుతున్నాయి. 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొని ప్రాజెక్టును పూర్తి చేసింది. ఇప్పుడు మిగిలిన సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలి అని చల్మెడ అన్నారు.

'పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి'

నల్గొండ రూరల్, అక్టోబర్ 03 :



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ మాదిగ సైన్యం (టీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల రవన్న మాదిగ డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నల్లగొండలోని తెలంగాణ మాదిగ సైన్యం జిల్లా కార్యాలయంలో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ మాదిగ సైన్యం సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల కోసం అద్దె హాస్టల్ భవనాలపై ఆధారపడకుండా సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొడతాల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి నక్కల సైదులు, జిల్లా అధ్యక్షుడు నరసింహ, టీఎంఎస్ నాయకులు పెదమం శివ, గిరి, చందు, మోహన్ పాల్గొన్నారు.

తెలంగాణలో స్థానికత అంశం - మరోసారి స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు

హైదరాబాద్ :తెలంగాణ స్థానికత విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత ఇచ్చింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందేనని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ బెంచ్ ఇచ్చిన తీర్పును పునరుద్ఘాటించింది. తెలంగాణ స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి నిబంధనను సవాల్ చేస్తూ జెల్ల అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. నిబంధన ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్? వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్ష(నీట్)కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదువుకుంటేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం



చేసింది. ఈ వ్యవహారంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను మరోసారి అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.అసలు కథ మొదలైంది ఇక్కడ : వైద్య విద్యలో స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్న విద్యార్థులు నీట్ రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు స్వరాష్ట్రం తెలంగాణలో చదివి ఉండాలని ప్రభుత్వం గతంలో ఉత్తర్వులను జారీ చేసింది. అప్పుడే కొంతమంది విద్యార్థులు ఈ అంశంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయగా, నిబంధనలను తప్పుబడుతూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.దీనిపై తెలంగాణ ప్రభుత్వం నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. ఈ కేసు విచారణను చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్‌ల ధర్మాసనం అన్ని అంశాలను పరిగణించి కొద్ది రోజుల పాటు తీర్పును రిజర్వ్ చేసింది. ఆగస్టు 05న వాదనలను విన్న అనంతరం విచారణను ముగిస్తున్నట్లు తెలిపిన న్యాయస్థానం, ఇంకేమైనా వాదనలుంటే ఆగస్టు 8లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని ఇరు వర్గాలను ఆదేశించింది.ప్రభుత్వంపై సీజేఐ ఆగ్రహం : స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని జస్టిస్ గవాయ్ విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు ధర్మాసనంతో చెప్పారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..